सत्यमेव जयते

# భారత ప్రభుత్వపు జీవవైవిధ్య చట్టం

## 2002లోని "వాడుక మరియు ప్రయోజనాల పంపకం" యంత్రాంగం

# నిర్దేశ పత్రం



## తెలంగాణ రాష్ట్ర జీవవైవిధ్య మండలి

### తెలంగాణ ప్రభుత్వం

హైదరాబాద్



# భారత ప్రభుత్వపు జీవవైవిధ్య చట్టం

## 2002లోని "వాడుక మరియు ప్రయోజనాల పంపకం" యంత్రాంగం

# నిర్దేశ పత్రం

"జీవవైవిధ్య చట్టాన్ని, జీవవైవిధ్య నిబంధనలను అమలు చేసేందుకు సంస్థాగత నిర్మాణాలను బలోపేతం చేయడం, వాడుక, మరియు ప్రయోజనాల పంపకం"

– యు.ఎన్.ఇ.పి – జి.ఇ.ఎఫ్ – ఎం.ఒ.ఇ.ఎఫ్ ఎ.బి.యస్ ప్రాజెక్టు


జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ
చెన్నై

తెలంగాణ రాష్ట్ర జీవవైవిధ్య మండలి
హైదరాబాద్

అన్ని హక్కులు సురక్షితం

**కూర్పు:**

**లావణ్య విష్ణుసాగర్,** ప్రాజెక్ట్ అసోసియేట్ (లా & పాలసీ)
యు.ఎన్.ఇ.పి - జి.ఇ.ఎఫ్ - ఎం.ఒ.ఇ.ఎఫ్ ప్రాజెక్టు బృందం, ఎన్.బి.ఎ

**కృతజ్ఞతలు:**

ఈ పత్రం రూపొందించడంలో విశేష సూచనలు, అమితమైన ప్రోత్సాహాన్ని అందించిన డా॥ బాలకృష్ణ పీసుపాటి గారికి (ఛైర్మన్, జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ) నా కృతజ్ఞతలు. నాకు మార్గదర్శనం చేస్తూ, మద్దతునిస్తున్న శ్రీ సి. అచలేందర్ రెడ్డి గారికి (సెక్రటరీ, జీతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ) నా ధన్యవాదాలు.

ఈ పత్రం రూపకల్పనలో సహకరించిన, విమర్శనాత్మక సూచనలు చేసిన డా. కబీర్ ఎస్.బవికట్టె గారికి నా కృతజ్ఞతలు.

ఈ పత్రం రూపకల్పనలో నాకు సహాయ సహకారాలందించిన నా ప్రాజెక్టు మానేజర్ ఈశ్వర్ సి. పూజార్ గారికి, సభ్యులు డా. ప్రకాశ్ నెల్లియత్, కుమారి ఆర్. విద్య, కుమారి ఎస్.టి. సెల్వి, శ్రీ ఎన్. సింగారం మరియు డా. థామ్సన్ సి జేకబ్ గార్లకు నా ధన్యవాదాలు.

ఈ పత్రంపై సొచనలను అభిప్రాయాలను వెల్లడించిన ఎన్.బి.ఎ వారి టెక్నికల్ అండ్ లీగల్ విభాగానికి, వాడుదల మరియు ప్రయోజనాల పంపకం నిపుణుల కమిటీకి నా ధన్యవాదాలు.

**నిష్పూచీ:**

యు.ఎన్.ఇ.పి- జి.ఇ.ఎఫ్- ఎం.ఒ.ఇ.ఎఫ్ సంయుక్తంగా నిర్వహిస్తున్న “2002 నాటి జీవవైవిధ్య చట్టాన్ని, 2004లో ఏర్పరిచిన జీవవైవిధ్య నిబంధనలను అమలు చేసేందుకు సంస్థాగత నిర్మాణాలను బలోపేతం చేయడం” ప్రాజెక్టులో భాగంగా ఈ నిర్దేశ పత్రాన్ని ప్రచురిస్తున్నాము. ఈ పత్రంఓ పేర్కొన్న అభిప్రాయాలన్నీ నిర్దేశిత చట్టపు నిబంధనల ప్రకారం వ్యక్తం చేయబడ్డాయి.

ఏదైనా తప్పు దొర్లినా, ఎక్కడైనా పొరపాటు జరిగినా అది ఉద్దేశపూర్వకంగా జరుఇగినది కాదు, అటువంటి తప్పులకు ప్రాజెక్టుగానీ, ఎన్.బి.ఎ గానీ బాధ్యత వహించదు.

ఈ పత్రంలో ఉపయోగించిన బొమ్మలు, చిత్రాలు పబ్లిక్ డొమైన్ (బహిరంగ లబ్యత) నుండి తీసుకోబడ్డాయి. ఈ ప్రచురణ వాణిజ్య ప్రయోజనాల కోసం కాదు. అవగాహనా కల్పన, సామర్ధ్య పెంపు కోసం ఉద్దేశించినది.

**డిజైన్ క్రెడిట్స్:**

**శ్రీ ఎన్. సింగారం**

యు.ఎన్.ఇ.పి - జి.ఇ.ఎఫ్ - ఎం.ఒ.ఇ.ఎఫ్ ప్రాజెక్టు బృందం, ఎన్.బి.ఎ

**ముద్రణ:**

**గాయత్రి గ్రాఫిక్ పాయింట్**
బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్ - 500044.
సెల్: 9246272581, 040-66772580

# విషయ సూచిక

భారత ప్రభుత్వ జీవవైవిధ్య చట్టం, 2002 (క్లుప్తంగా)

జీవ వనరులు

జీవ వనరులకు సంబంధించిన పరిజ్ఞానం

జీవవైవిధ్య చట్ట ప్రకారం వ్యక్తులు, సంస్థల వర్గీకరణ

జీవవైవిధ్య చట్ట ప్రకారం కొన్ని ప్రయోజనాల వర్గీకరణ

జీవవైవిధ్య చట్ట ప్రకారం ఏర్పరిచే కొన్ని సంస్థలు

విభాగాలు, వర్గీకరణల ప్రకారం ఎన్.బి.ఎ, ఎస్.బి.బిల పరిధి

వాడుక, ప్రయోజనాల పంపకపు యంత్రాంగం

చట్టంలో

వాడుక, ప్రయోజనాల పంపకం కోసం
ఆమోదించడబడిన దరఖాస్తుల ప్రక్రియా విధానం

జీవవైవిధ్య నిబంధనలు, 2004

జీవవైవిధ్య యాజమాన్య కమిటీలు

అపరాధాలకు చట్ట ప్రకారం విధించబడే జరిమానా

సంకేతాక్షరాలు

# ముందుమాట

జీవవైవిధ్య చట్టం నిబంధనల ప్రకారం “వాడుక, ప్రయోజనాల సంపకాల”ను అమలు చేయడం సవాలే. ఇది జీవవైవిధ్య చట్టం ఉద్దేశాలను, కన్వెన్షన్ ఆన్ బయోలాజికల్ డైవర్సిటీ ఉద్దేశాలను నెరవేర్చడంలోనూ జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ (ఎన్.బి.ఎ) రాష్ట్ర జీవవైవిధ్య మండలి (ఎస్‌బిబి), స్థానిక స్థాయిలో జీవవైవిధ్య యాజమాన్య కమిటీ (బి.ఎం.సి)లకు అవకాశం కల్పిస్తుంది.

నియమ నిబంధనలు అమలులోకి వచ్చి దశాద్దం గడచినా, చట్టప్రకారం “వాడుక, ప్రయోజనాల పంపకాల” నిబంధనల గురించి హక్కుదారులలో స్పష్టత లేదు. యు.ఎన్.ఇ.పి – జి.ఇ.ఎఫ్ – ఎం.ఒ.ఇ.ఎఫ్ – ఎబిఎస్ ప్రాజెక్టులో భాగంగా వెలువడుతున్న ఈ ప్రచురణ “వాడుక, ప్రయోజనాల పంపకాల” అంశాలపై మెరుగైన అవగాహన కలిగిస్తుందని ఎన్.బి.ఎ భావిస్తోంది.

ఈ నిర్దేశ పత్రం జీవవైవిధ్య చట్టంలోని “వాడుక, ప్రయోజనాల పంపకాల”కి సంబంధించిన కీలక అంశాలపై అవలోకనం మాత్రమే, దీనిని చట్టానికి వ్యాఖ్యాన పత్రంలా పరిగణించకూడదు.

చట్టాన్ని, దానిలోని నియమ నిబంధనలను మరింత బాగా అర్థం చేసుకునేందుకు ఈ పత్రం దోహదపడుతుందని ఆశిస్తున్నాను.

P. Bala

**బాలకృష్ణ పీసుపాటి**

**చైర్మన్,**

జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ

చెన్నై

# జీవవైవిధ్య చట్టం, 2002 (క్లుప్తంగా)

**పరిధి మరియు విస్తృతి :** కన్వెన్షన్ ఆన్ బయోలాజికల్ డైవర్సిటీ (సి.బి.డి) ఒడంబడికకి అనుగుణంగా భారతదేశం 2002లో జీవవైవిధ్య చట్టాన్ని రూపొందించింది.

సి.బి.డి ఒడంబడిక 1992లో ఆమోదించబడగా, ఆ ఒడంబడికలోని ప్రకరణల ప్రకారం మన జీవ వనరులపై ఉన్న ఒత్తిడులతో సమర్థంగా వ్యవహరించేందుకు ఈ చట్టం 2002లో రూపొందింది. 2004లో జీవవైవిధ్య నిబంధనలు రూపొందాయి.

తదుపరి ఎన్నో రాష్ట్రాలు ఈ చట్టాన్ని అమలుచేసేందుకు సూచనలు చేసాయి.

జీవవైవిధ్య చట్టం, 2002 సెక్షన్ 2(బి) ప్రకారం జీవవైవిధ్యాన్ని ఈ క్రింది విధంగా నిర్వచించవచ్చు: "జీవవైవిధ్యం" అంటే అన్ని ఉత్పత్తి స్థానాల ద్వారా జీవించివున్న జీవ రాశులలో భిన్నత, వాటికి సంబంధించిన జీవావరణ సంకీర్ణతలు అని అర్థం. జాతులలోనూ లేదా జాతులు, జీవావరణ వ్యవస్థల మధ్య వైవిధ్యం ఇందులో చేరివుంటుంది.


ఈ చట్టం భారతదేశానికంతటికీ వర్తిస్తుంది.




# జీవ వనరులు

జీవవైవిధ్య చట్టం, 2002 ప్రకారం జీవవైవిధ్య పరిధిలోకి వచ్చే అన్ని అంశాలు చట్టం కోసం వర్తిస్థాయి. వీటిని “జీవ వనరులు” అని అంటారు.

జీవవైవిధ్య చట్టం, 2002 సెక్షన్ 2(సి) ప్రకారం జీవ వనరులను ఈ క్రింది విధంగా నిర్వచించవచ్చు: “జీవ వనరులు” అంటే వృక్షాలు, జంతువులు, సూక్ష్మజీవరాశులు లేదా వాటి భాగాలు, వాటి జన్యుసంబంధ పదార్థాలు, వాస్తవిక లేదా సంభావ్య వినియోగం లేదా విలువలతో అనుబంధోత్పత్తులు (విలువ ఆధారిత ఉత్పత్తులు మినహా) అని అర్థం. అయితే ఇందులో మానవ జన్యుసంబంధ పదార్థాలు ఉండవు.






## జీవ వనరులకు సంబంధించిన పరిజ్ఞానం

జీవవైవిధ్య చట్టం, 2002 జీవ వనరులకు మాత్రమే కాకుండా చట్టంలోని నిబంధనల ప్రకారం జీవ వనరులకు సంబంధించిన పరిజ్ఞానానికి కూడా వర్తిస్తుంది. చట్టంలో ఇలా జీవ వనరులకు సంబంధించిన పరిజ్ఞానాన్ని కూడా చేర్చడం సి.బి.డి ఒడంబడిక ప్రకరణలకు అనుగుణంగా జరిగింది. సి.బి.డి ఒడంబడిక సంప్రదాయక పరిజ్ఞానాన్ని మాత్రమే ప్రస్తావిస్తే, జీవవైవిధ్య చట్టం, 2002 "జీవ వనరులకు సంబంధించిన పరిజ్ఞానం"అనే విస్తృత పదాన్ని ఉపయోగిస్తుంది. దీని వలన అధికార యంత్రాగానికి జీవ వనరులకు సంబంధించిన పరిజ్ఞానాన్ని ఉపయోగించుకునేందుకు సంఘటిత విధానాన్ని అనుసరించే విశాల పరిధి లభిస్తుంది.



## జీవవైవిధ్య చట్టం ప్రకారం వ్యక్తులు, సంస్థల వర్గీకరణ

చట్టాన్ని అమలు పరిచేందుకు చట్టం వ్యక్తులను, సంస్థలను తగిన విధంగా వర్గీకరిస్తుంది. వ్యక్తులు లేదా సంస్థలు స్థూలంగా – భారతీయులు – విదేశీయులు అనే రెండు రకాలుగా వర్గీకరించబడ్డాయి.

వ్యక్తులు ఈ విధంగా వర్గీకరించబడ్డారు.

### భారతీయ పౌరులు కాని వ్యక్తులు (విదేశీయులు)



భారతీయ పౌరసత్వం కలిగి ఉండి, దేశంలో నివసించిన వ్యక్తులు – భారతీయ ఆదాయపు పన్ను చట్టం 1961 ప్రకారం – ప్రవాస భారతీయులు (ఎన్నారైలు).




### భారత పౌరులు



## సంస్థలు ఈ విధంగా వర్గీకరించబడ్డాయి:



భారతదేశంలో నమోదు కాని లేదా రిజిస్టర్ కాకుండా ఉన్న సంఘటిత సంస్థ, సంఘం లేదా వ్యవస్థ (విదేశీ సంస్థలు).



భారతదేశంలో నమోదయి లేదా రిజిస్టర్ చేసుకుని - మూలధనంలో లేదా యాజమాన్యంలో విదేశీ భాగస్వామ్యం ఉన్న సంఘటిత సంస్థ, సంఘం లేదా వ్యవస్థ (విదేశీ భాగస్వామ్యం కలిగిన దేశీయ సంస్థలు).

భారతదేశంలో నమోదయి, లేదా రిజిస్టర్ చేసుకున్న సంఘటిత సంస్థ, సంఘం, లేదా వ్యవస్థ (దేశీయ సంస్థలు).



## జీవవైవిధ్య చట్టం ప్రకారం కొన్ని ఉద్దేశాల వర్గీకరణ

జీవవైవిధ్య చట్టం, జీవ వనరుల మరియు జీవ వనరులకు సంబంధించిన పరిజ్ఞానం వాడుకనీ, ఉపయోగించుకోడాన్నీ యోచిస్తుంది. ఈ ఉపయోగాలను (అ) వాణిజ్యపరమైన వినియోగం (ఆ) పరిశోధన (ఇ) జీవ పరిరక్షణ లేదా జీవ వినియోగం (బయో సర్వే లేదా బయో యుటిలైజేషన్) అనే మూడు రకాలుగా విభజించవచ్చు.

జీవవైవిధ్య చట్టం, 2002 సెక్షన్ 2(ఎఫ్) ప్రకారం, "వాణిజ్యపరమైన వినియోగం" ఈ క్రింది విధంగా నిర్వచించబడింది: "వాణిజ్యపరమైన వినియోగం" అంటే ఔషదాలు, పారిశ్రామిక ఎంజైములు, ఆహారరుచులు, సువాసనలు, అలంకరణ సామాగ్రి, రసాయనాలు, జిగుర్లు, రంగులు, జన్యు సంబంధ మార్పుల ద్వారా పంటలు, పశు సంపదను మెరుగుపర్చటం కొరకు జన్యువుల వినియోగం వంటి జీవ వనరులను ఉపయోగించడం అని అర్థం. ఇటువంటి తరహా ఉపయోగాలు కలిగిన ఇతర అన్ని జీవ వనరుల వాణిజ్యపరమైన వినియోగానికి ఈ నిర్వచనం వర్తిస్తుంది.

ఈ నిర్వచనాన్ని చదివితే - కొన్ని ప్రయోజనకారులైన తుది వినియోగాలను, ప్రక్రియలను కలిగి ఉండే జీవ వనరులకు ఈ చట్టం వర్తిస్తుందని అర్థమవుతుంది.








వాణిజ్యపరమైన వినియోగం నిర్వచనానికి కొన్ని జీవ వనరుల వినియోగం నుంచి మినహాయింపు ఉంది. వివిధ పద్ధతుల వ్యవసాయం, ఉద్యానవనాలు, కోళ్ళ పరిశ్రమ, పశుపోషణ, పశుసంవర్ధక లేదా తేనెటీగల పెంకపంలోని సంప్రదాయక పెంపకం లేదా వాడుక పద్ధతులకు ఈ నిర్వచనం వర్తించదు.





జీవవైవిధ్య చట్టం, 2002 సెక్షన్ 2(ఎఫ్) ప్రకారం, "పరిశోధన" ఈ క్రింది విధంగా నిర్వచించబడింది: "పరిశోధన" అంటే ఉత్పత్తులను సృష్టించడానికి లేదా మార్పు చేయడానికి లేదా ఏదైనా వాడకం చేయడానికి జీవావరణ వ్యవస్థలు, జీవించివున్న జీవరాశులు లేదా అందుకు సంబంధించిన వ్యుత్పన్నములు ఉపయోగాలు, ఏదైనా జీవ వనరు లేదా సాంకేతిక పరిజ్ఞాన వర్తింపు అంశాన్ని అధ్యయనం లేదా క్రమానుగత దర్యాప్తు చేయడం అని అర్థం.









జీవవైవిధ్య చట్టం, 2002 సెక్షన్ 2(డి) ప్రకారం, "జీవ పరిరక్షణ లేదా జీవ వినియోగం (బయో సర్వే లేదా బయో యుటిలైజేషన్)" ఈ క్రింది విధంగా నిర్వచించబడింది: "జీవ పరిరక్షణ లేదా జీవ వినియోగం" అంటే ఏదైనా ఉద్దేశం కోసం జాతులు, ఉపజాతులు, జన్యువులు, జీవ వనరుల భాగాల అధ్యయనం లేదా సేకరణ అని అర్థం. వర్ణన, జాబితా తయారుచేయడం, జీవమాపకం అంశాలు ఈ నిర్వచనం పరిధిలోకి వస్తాయి.





ఈ నిర్వచనం జీవాన్వేషణ అంశాన్ని వివరిస్తుంది. ఏ రూపంలోనైనా ఏ ఉద్దేశానికైనా అంటే వర్ణన, జాబితా తయారుచేయడం, జీవమాపకం కోసం చేపట్టే – జీవ వనరుల అధ్యయనం లేదా సేకరణ ఈ నిర్వచనానికి వర్తిస్థాయి.





## జీవవైవిధ్య చట్టం ప్రకారం ఏర్పరిచే కొన్ని సంస్థలు

ఈ చట్ట ప్రకారం శాసనం ద్వారా ఏర్పడిన మూడు సంస్థలు ఉన్నాయి:

1. జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ (ఎన్.బి.ఎ)
2. రాష్ట్ర జీవవైవిధ్య మండలలు (ఎస్.బి.బి)
3. జీవవైవిధ్య యాజమాన్య కమిటీలు (బి.ఎం.సి)

జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ (ఎన్.బి.ఎ) జాతీయ స్థాయి సంస్థగా తమిళనాడులోని చెన్నై కేంద్రంగా ఏర్పడింది.

2002లో జీవవైవిధ్య చట్టం (BD Act) ప్రకారం జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ పాత్ర బహుముఖమైనది. జీవ వనరులను సుస్థిరంగా వినియోగించేలా చూడడంతో పాటు, సుస్థిర వినియోగం వల్ల లభించే ప్రయోజనాలు సముచితంగా, సమ పంపకం జరిగేలా చూస్తుంది. దేశంలోని జీవ వనరుల వాడుకను, లభించే ప్రయోజనాలను నియంత్రించే బాధ్యతను కూడా కలిగి ఉంది. జీవవైవిధ్యానికి సంబంధించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకునే నిర్ణయాల విషయంలో సలహాదారుగా వ్యవహరిస్తుంది.

ఎన్.బి.ఎ భారతదేశం వెలుపల - దేశీయ జీవ వనరుల లేదా జీవ వనరులకు సంబంధించిన పరిజ్ఞానంపై మేథో సంపత్తి హక్కులు (IPR) ఇవ్వడాన్ని కేంద్ర ప్రభుత్వం తరపున - దేశం నుంచే వ్యతిరేకిస్తుంది. అంతేకాకుండా, అవసరమైనప్పుడు చట్టంలో పేర్కొన్న విధంగా నిబంధనలు అమలు చేసేందుకు కావలసిన చర్యలు చేపడుతుంది.

రాష్ట్ర జీవవైవిధ్య మండలలు రాష్ట్ర స్థాయిలో ఏర్పడుతాయి. రాష్ట్ర జీవవైవిధ్య మండలులు కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలకు లోబడి, జీవవైవిధ్య

సంరక్షణ, వాటి అంశాల సుస్థిర వినియోగం, జీవ వనరుల వినియోగం ద్వారా లభించే ప్రయోజనాలు సముచితంగా పంపకం చేయడంలో రాష్ట్ర ప్రభుత్వాలకి సలహాలు ఇస్తాయి.

జీవవైవిధ్య చట్టంలోని ప్రకరణలు అమలుచేయడానికి అవసరమైన కార్యక్రమాలు చేపట్టడం లేదా రాష్ట్ర ప్రభుత్వాలు సూచించిన తత్సమాన చర్యలు చేపట్టడం వీటి విధి.

జీవవైవిధ్య చట్టాన్ని స్థానిక స్థాయిలో అమలు చేసేందుకు, చట్టంలో పేర్కొన్న ఉద్దేశాలను స్థానిక స్థాయిలో నెరవేర్చేందుకు జీవవైవిధ్య యాజమాన్య కమిటీలు (బి.ఎం.సి) ఏర్పడ్డాయి.

ఈ చట్టం స్థానిక సంస్థలను గుర్తించేందుకు భారత రాజ్యాంగంపై ఆధారపడుతుంది. అన్ని పంచాయతీలు, మున్సిపాలిటీలు లేని పక్షంలో రాజ్యాంగం లేదా కేంద్ర చట్టం లేదా రాష్ట్ర చట్టంలోని ఏవైనా ఇతర నిబంధనల ప్రకారం ఏర్పడిన స్వపరిపాలన సంస్థలు జీవవైవిధ్య చట్టం పరిధిలోకి వస్తాయి.

చట్టం స్థానికంగా జీవ వనరుల పరిరక్షణ కోసం అమలు చేయాల్సిన ఎన్నో కార్యక్రమాలను జీవవైవిధ్య యాజమాన్య కమిటీలకు ద్దేశించింది. ప్రజా జీవవైవిధ్య రిజిస్టర్లు రూపొందించి సక్రమంగా నిర్వహించడం, ప్రజా జీవవైవిధ్య రిజిస్టర్లలో నమోదు చేసే సంప్రదాయిక పరిజ్ఞానాన్ని సంరక్షించడం వాణిజ్య మరియు పరిశోధనా అవసరాల కోసం జీవ వనరులు మరియు / లేదా సంబంధిత సంప్రదాయిక పరిజ్ఞానం యొక్క వాడుకకి సంబంధించిన వివరాలను నమోదు చేసుకుని భద్రపరచటం. జీవ వనరులను సంరక్షించడం, సుస్థిరంగా వినియోగించటం జీవవైవిధ్య యాజమాన్య కమిటీల ముఖ్య విధులు.

జీవ వనరుల వాడుక, ప్రయోజనాల పెంపకానికి సంబంధించి జీవవైవిధ్య యాజమాన్య కమిటీలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సలహాదారులుగా వ్యవహరిస్తాయి. తమ పరిధిలోని జీవ వనరుల వాడుకకు, సేకరణ కొరకు తగిన రుసుము విధించే హక్కు జీవవైవిధ్య యాజమాన్య కమిటీలకు ఉంది.

జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ (ఎన్.బి.ఎ) రాష్ట్ర జీవవైవిధ్య చట్టం మండలలు (ఎస్.బి.బి) శాసనబద్ధంగా ఏర్పడిన సంస్థలు, వీటికి శాశ్వత పారంపర్యత్వము


ఉంటుంది. ఉమ్మడి మొహరు ఉంటుంది. ఇవి ఎవరిపైనైనా దావా వేయగలవు, అంతేకాదు వీటి పేరిట, ఇవి కలిగి ఉన్న చరాచర ఆస్థులపైన ఎవరైనా దావా వేయవచ్చు.

కేంద్రపాలిత ప్రాంతాల విషయంలో జీవవైవిధ్య మండలాలు ఉండవు, కానీ జాతీయ జీవవైవిధ్య కేంద్ర ప్రభుత్వం నిర్ధారించిన కొంత మంది వ్యక్తులకు లేదా ఏదైనా సంస్థకు – ఆ బాధ్యతలను ప్రాధికార సంస్థ అప్పగించవచ్చు.

విభాగాలు, వర్గీకరణల ప్రకారం ఎన్.బి.ఎ, ఎస్.బి.బిల పరిధి

వాణిజ్య వినియోగం, పరిశోధన, జీవ పరిరక్షణ లేదా జీవ వినియోగం అవసరాల కోసం జీవ వనరులు మరియు / లేదా సంబంధిత సంప్రదాయిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోడానికి సంబంధించి ఈ క్రింది విధంగా వర్గీకరించిన వ్యక్తులకు అందించడానికి, నియంత్రింటానికి జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థకి అధికారాలున్నాయి.

తత్సంబంధిత వ్యక్తులు / సంస్థలను నియంత్రించడమే కాకుండా, ఈ క్రింద చెప్పబడిన అంశాలను నియంత్రించడానికి జీతీయ జీవవైవిధ్య చట్టం ప్రాధికార సంస్థకు అధికారాలున్నాయి. ఈ కార్యకలాపాల పూర్తి వివరణ ఈ పత్రం తదుపరి పేజీలలో ఉంది.



జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ

కార్యకలాపాల ఆధారిత వర్గీకరణ

అందరు వ్యక్తులు, అన్ని సంస్థలు

పరిశోదనా ఫలితాల బదిలీ

వివిధ మేథో సంపత్తి హక్కుల వర్తింపు

విదేశీ భాగస్వామ్యం ఉన్న ఎవరైనా వ్యక్తి లేదా ఏదైనా సంస్థ

భారతదేశంలో లేదా మరెక్కడైనా

జీతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థకి ఉన్నట్లే, రాష్ట్ర జీవవైవిధ్య మండలులకు కూడా ఈ క్రింది విధంగా వర్గీకరకించిన వ్యక్తులను నియంత్రించడానికి అధికారాలు ఉన్నాయి.

రాష్ట్ర జీవవైవిధ్య మండలి

వ్యక్తి/ సంస్థ ఆధారిత వర్గీకరణ

వాణిజ్యపరమైన వినియోగం,
వాణిజ్య వినియోగం కోసం
జీవ పరిరక్షణ మరియు జీవ వినియోగం

భారతీయులు

పై భాగంలో లేని దేశీయ సంస్థలు

మినహాయింపులు

జీవవైవిధ్య చట్టం పోషకులతో సహా స్థానిక ప్రజలు,
ఆ ప్రాంతంలోని సముదాయాలు,
వ్యవసాయదారులు

దేశీయ పరిజ్ఞానాన్ని ఉపయోగించి
చికిత్స చేసే వైద్యులు, హకీంలు

పైన చూపిన విధంగా, స్థానిక ప్రజలు, ఆ ప్రాంతంలోని సముదాయాలు. వ్యవసాయదారులు జీవవైవిధ్య పోషకులతో సహా, దేశీయ పరిజ్ఞానాన్ని ఉపయోగించి చికిత్స చేసే వైద్యులు, హకీంలు రాష్ట్ర జీవవైవిధ్య మండలుల పరిధి నుంచి మినహాయించడ్డారు.







## వాడుక, ప్రయోజనాల పంపకం (ఎ.బి.ఎస్) యంత్రాంగం

యంత్రాంగం : జీవవైవిధ్య చట్టం, 2002 "వాడుదల, ప్రయోజనాల పంపకం (ఎ.బి.ఎస్)" యంత్రాంగాన్ని చట్టబద్ధతగల వ్యవస్థగా ప్రతిపాదిస్తుంది. దేశంలోని జీవ వనరుల లేదా దేశీయ జీవ వనరుల నుంచి పొందిన వాణిజ్యపరమైన వినియోగం, పరిశోధన, జీవ పరిరక్షణ మరియు జీవ వినియోగ కార్యకలాపాలను నియంత్రించడానికి చట్టంలో ఈ యంత్రాంగానికి చట్టబద్ధత కల్పించబడింది.

కొత్తగా ఆవిర్భవిస్తున్న జీవవైవిధ్య న్యాయశాస్త్రంలో "వాడుక, ప్రయోజనాల పంపకం" ముఖ్యమైన అంశం. జీవ వనరులను వాణిజ్య వినియోగం కోసం వాడినప్పుడు, లభించే ప్రయోజనాలను సముచితంగా, సమానంగా పంచే వ్యవస్థ "వాడుక, ప్రయోజనాల పంపకం (ఎ.బి.ఎస్)" యంత్రాంగం.

ఈ వ్యవస్థ ద్వారా లభించిన ప్రయోజనాలను - జీవవైవిధ్య పరిరక్షణ కొరకు - లబ్దిదారులకు అందించడం జరుగుతుంది.

"వాడుక, ప్రయోజనాల పంపకం (ఎ.బి.ఎస్)" యంత్రాంగానికి చట్టబద్ధత ఉన్న కారణంగా, దేశీయ, అంతర్జాతీయ చట్టాలకు అనుగుణ్యంగా ఉంటుంది.



జాతీయ జీవవైవిధ్య ప్రపాధికార సంస్థ నియంత్రణా పరిధిలోని వచ్చే వ్యక్తులు జీవవైవిధ్య చట్టం ప్రకారం జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ నుంచి ముందస్తు అనుమతి కోరవలసి ఉంటుంది. ఇంకా, జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ

నియంత్రణా పరిధిలోని వ్యక్తి మధ్య జరిగే – దేశంలోని లేదా దేశానికి చెందిన ఏదైనా జీవ వనరుల పరిశోధనా ఫలితాల బదిలీ దేశంలోని ఏ జీవ వనరు లేదా దానికి సంబంధించిన పరిజ్ఞానంపై మేథో సంపత్తి హక్కులు పొందేందుకు దరఖాస్తు వంటి వాటిని “వాడుక, ప్రయోజనాల పంపకం (ఎ.బి.ఎస్)” యంత్రాంగం నియంత్రిస్తుంది.








పైన చెప్పుకున్న ఉద్దేశాలను నెరవేర్చేందుకు జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థకు అధికారాలు ఉన్నాయి. ఈ విషయంలో వ్యక్తి లేదా సంస్థలది ఏ రకమైన వర్గీకరణ అయినా, వారు జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ నుంచి ముందస్తు అనుమతి కోరవలసి ఉంటుంది.

ఏదైనా జీవ వనరు లేదా దానికి సంబంధించిన పరిజ్ఞానాన్ని మూడో పక్షానికి బదిలీ చేసేందుకు అవసరమైన అనుమతులిచ్చే అధికారం కూడా జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థకు ఉంది.

ఏదైనా జీవ వనరు లేదా పరిజ్ఞానం బదిలీ కొరకు ఆమోదం మంజూరు పొందిన వ్యక్తి లేదా సంస్థ, సదరు ఆమోదంలోని విషయాంశంగా ఉన్న ఏదైనా జీవ వనరు లేదా దానికి సంబంధించిన పరిజ్ఞానాన్ని జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ యొక్క ముందస్తు అనుమతి లేకుండా మూడో పక్షానికి బదిలీ చేయరాదు.

భారత పౌరులు లేదా దేశీయ సంస్థలు - వాణిజ్య వినియోగం, పరిశోధన, జీవ పరిరక్షణ లేదా జీవ వినియోగం అవసరాల కోసం జీవ వనరులను ఉపయోగించుకోవాలన్నా, సేకరించాలన్నా ఆయా రాష్ట్ర జీవవైవిధ్య మండలుల నుంచి ముందస్తు అనుమతి పొందాలి. ఇటువంటి వినతులను ఆమోదించడానికి లేదా తిరస్కరించడానికి, నియంత్రించడానికి రాష్ట్ర జీవవైవిధ్య మండలులకు అధికారాలు ఉన్నాయి.

ఈ విషయంలో నిర్ణయం తీసుకునే ముందు జాతీయ జీవవైవిధ్య సంస్థ, రాష్ట్ర జీవవైవిధ్య మండలులు స్థానికంగా ఉండే జీవవైవిధ్య యాజమాన్య కమిటీలను సంప్రదించాలి.



ఈ చట్టం ప్రకారం ఏర్పడిన అన్ని సంస్థలు ఒకదానితో ఒకటి సమన్వయంతో పనిచేస్తూ, జీవ వనరుల పరిరక్షణ మరియు సుస్థిర వినియోగం జరిగేలా చూస్తాయి.

### చట్టం నిబంధనలు

జీవవైవిధ్య చట్టం, 2002లోని 3, 4, 6, 7, 21 విభాగాలు – చట్టం ప్రతిపాదించిన "వాడుక, ప్రయోజనాల పంపకం (ఎ.బి.ఎస్)" యంత్రాంగం యొక్క నియంత్రణా నిబంధనల సారం.

### విభాగం 3 :

భారతదేశంలో నమోదయి, లేదా రిజిస్టర్ చేసుకుని – విదేశీ భాగస్వామ్యం ఉన్న సంఘటిత సంస్థ, సంఘం, లేదా వ్యవస్థ లేదా వ్యక్తి దేశంలోని జీవ వనరులను లేదా వాటికి సంబంధించిన పరిజ్ఞానాన్ని వాణిజ్య వినియోగానికి, పరిశోధనకు లేదా జీవ వినియోగానికి వాడుకోదలచినా లేదా సేకరించదలచిన, జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ యొక్క ముందస్తు అనుమతి తప్పనిసరిగా పొందాలి.

### విభాగం 4 :

జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ ఆమోదం లేకుండా దేశంలోని లేదా భారతదేశం నుంచి పొందిన ఏదైనా జీవ వనరుకు సంబంధించిన ఏ పరిశోధనా ఫలితాలను – ఏ వ్యక్తీ లేదా విదేశీ భాగస్వామ్యం ఉన్న సంఘటిత సంస్థ, సంఘం, లేదా వ్యవస్థ బదిలీ చేయలేరు. ఈ విభాగం ప్రకారం జరిగే బదిలీ నగదు ప్రతిఫలం కావచ్చు, కాకపోవచ్చు. ఈ విభాగం పరిశోధనల ఫలితాల ప్రచురణ లేదా ఏవైనా సెమినార్లు లేదా వర్క్‌షాపులో ఈ పరిజ్ఞానాన్ని పంచుకోడాన్ని నిరాకరిస్తుంది. అటువంటి ప్రచురణలు కేంద్ర ప్రభుత్వంచే జారీ చేయబడిన మార్గదర్శకాలకు అనుగుణంగా ఉండాలి.

### విభాగం 6 :

జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ ఆమోదం లేకుండా మేథో సంపత్తి హక్కుల కోసం దరఖాస్తు చేయరాదు. జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ ముందస్తు అనుమతి లేకుండా ఏ వ్యక్తీ భారతదేశం నుంచి పొందిన జీవ వనరుపై ఏదైనా పరిశోధన లేదా సమాచారం ఆధారంగా ఎదైనా కొత్త ఆవిష్కరణ కోసం

భారతదేశంలో లేదా వెలుపల ఏదైనా మేథో సంపత్తి హక్కు కోసం దరఖాస్తు చేయరాదు. అయితే ఒక వ్యక్తి ఒక పేటెంట్ కోసం దరఖాస్తు చేసినట్లయితే, అట్టి పేటెంట్‌కు సీలు వేయడానికి ముందు జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ నుంచి దరఖాస్తుకు ఆమోదం పొందాలి.

ఈ చట్టం ప్రకారం ఏర్పడిన అన్ని సంస్థలు ఒకదానితో ఒకటి సమన్వయంతో పనిచేస్తూ, జీవ వనరుల పరిరక్షణ మరియు సుస్థిర వినియోగం జరిగేలా చూస్తాయి.

ఒక వేళ దరఖాస్తు చేసుకున్న మేథో హక్కుల సంపత్తి అర్జీ – భారతదేశంలోని మొక్కల జాతుల సంరక్షణ చట్టానికి చెందినదైతే, ఆ దరఖాస్తును మినహాయించవచ్చు. అటువంటి సందర్భాలలో హక్కుని కల్పించే సంస్థ సంబంధిత పత్రాలను జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థకు సమర్పించాలి.

### విభాగం 7:

పైన చెప్పుకున్న వర్గీకరణలో లేని భారతీయులు లేదా దేశీయ సంస్థలు ఏవైనా రాష్ట్రంలోని జీవ వనరులను లేదా వాటికి సంబంధించిన పరిజ్ఞానాన్ని వాణిజ్య వినియోగానికి, పరిశోధనకు లేదా జీవ వినియోగానికి వాడుకోదలిస్తే లేదా సేకరించదలచినా, సంబంధిత రాష్ట్రం యొక్క జీవవైవిధ్య మండలికి ముందస్తు సమాచారం అందించాలి.

స్థానిక ప్రజలు, ఆ ప్రాంతంలోని సముదాయాలు, వ్యవసాయదారులు, జీవవైవిధ్య పోషకులతో సహా, దేశీయ పరిజ్ఞానాన్ని ఉపయోగించి చికిత్స చేసే వైద్యులు, హకీంలు రాష్ట్ర జీవవైవిధ్య మండలుల పరిధి నుంచి మినహాయించబడ్డారు.

### విభాగం 21:

జీవ వనరులను లేదా వాటికి సంబంధించిన పరిజ్ఞానాన్ని వాణిజ్య వినియోగానికి, పరిశోధనకు లేదా జీవ వినియోగానికి వాడుకున్నా, సేకరించినా – తత్ఫలితంగా లభించే ప్రయోజనాలను న్యాయోచితంగా పంపకం చేయడం జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ బాధ్యత. దరఖాస్తుదారునకు, సంబంధిత స్థానిక సంస్థకు, లబ్దిదారులకు – పరస్పరం ఆమోదించిన షరతుల ప్రకారం పంచుతారు.

విభాగాలు 5, 40 – "వాడుక, ప్రయోజనాల పంపకం (ఎ.బి.ఎస్)" యంత్రాంగానికి ఉండే కొన్ని మినహాయింపుల గురించి తెలుపుతాయి.

## విభాగం 5:

భారతదేశంలోని పరిశోధనా సంస్థలు, ఇతర దేశాలలోని అట్టి ఇతర సంస్థలతో సహా సంస్థల మధ్య జీవ వనరులు లేదా వాటికి సంబంధించిన సమాచార మార్పిడి లేదా బదిలీలో ఇమిడి ఉన్న సహయోగ పరిశోధనా ప్రాజెక్టులకు – కేంద్ర ప్రభుత్వ అనుమతి ఉన్నట్లయితే, అవి కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం నడుచుకుంటుంటే – జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థకు ముందస్తు ఆమోదం కోసం దరఖాస్తు చేయనక్కరలేకుండా మినహాయింపు ఉంది. పొందిన మినహాయింపు ధృవీకరించే పత్రం నకలును ఇతర సంబంధిత పత్రాలను జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థకు సమర్పించాలి. భారత ప్రభుత్వం ద్వారా ప్రయోజితం చేయబడి సహయోగ పరిశోధనా ప్రాజెక్టులు నిర్వహిస్తున్న సంస్థలు, ఇతర దేశాలలోని అట్టి ఇతర సంస్థలు ఈ విభాగంలో ఉంటాయి.


## విభాగం 40:

కేంద్ర ప్రభుత్వం జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థతో సంప్రదించి అధికార రాజపత్రంలో ప్రకటన ద్వారా సాధారణ వాణిజ్య సరుకులుగా లావాదేవీలు నిర్వహించే జీవ వనరులతో సహా, ఏ వస్తువులనైనా ఈ చట్టం నుంచి మినహాయించవచ్చు.

ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం 190 జీవ వనరులను సాధారణ వాణిజ్య సరుకులుగా ప్రకటించింది. ఈ వస్తువులకు సాధారణ క్రయవిక్రయాల సరుకులుగా మాత్రమే మినహాయింపు ఉంటుంది, మరేఇతర ఉద్దేశాలకు కాదు.

## వాడుక, ప్రయోజనాల పంపకం కోసం ఆమోదించబడిన దరఖాస్తుల ప్రక్రియా విధానం.

“వాడుక, ప్రయోజనాల పంపకం (ఎ.బి.ఎస్)” దరఖాస్తులు ఒక్కోటిగా సక్రమంగా పరిశీలించబడ్డాయో లేదో నిర్ధారించేందుకు, నిర్ణయ ప్రక్రయలో తగిన జాగరూకత వహించారో లేదో తెలుసుకునేందుకు జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ ఈ క్రింద చూపిన ప్రక్రియని అమలు చేస్తుంది. ఈ పటం ఫారం 1, 2, 3, 4 రూపంలో వచ్చే దరఖాస్తులను సమీక్షించి, ఆమోదించే విధానాన్ని సూచిస్తుంది.



## జీవవైవిధ్య నిబంధనలు, 2004

జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ యొక్క పరిపాలన పద్ధతులు, వాడుక, ప్రయోజనాల పంపకం యంత్రాంగం ప్రక్రియలు, జీవవైవిధ్య యాజమాన్య కమిటీల ఏర్పాటు, జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థకు, రాష్ట్ర జీవవైవిధ్య మండలులకు, కేంద్ర ప్రభుత్వం 2004లో జీవవైవిధ్య యాజమాన్య కమిటీలకు తలెత్తే విధానపరమైన వివాదాలకు సంబంధించి జీవవైవిధ్య నిబంధనలు రూపొందించింది.

ఈ నిబంధనలు అనుబంధంలో గల వివిధ ఫారాలను కలిగి ఉంటాయి. వాడుక, ప్రయోజనాల పంపకం కోసం ఈ చట్టం ప్రకారం ఈ ఫారాలు జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ నుంచి పొందవలసిన అనుమతులకు సంబంధించినవి.

### ఫారం 1:

జీవ వనరులు, సహసంప్రదాయ పరిజ్ఞాన వినియోగం కోసం దరఖాస్తు పత్రం (విభాగం 3 మరియు విభాగం 19(1)).

### ఫారం 2:

పరిశోధన ఫలితాలను వాణిజ్య వినియోగం కోసం విదేశీ జాతీయులకు, కంపెనీలకు, ప్రవాస భారతీయులకు బదిలీ చేయడం కోసం జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ నుంచి ముందస్తు అనుమతి కోరే దరఖాస్తు పత్రం (విభాగం 4 మరియు 19(1)).

### ఫారం 3:

మేథో సంపత్తి హక్కు కోసం జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ నుంచి ముందస్తు అనుమతి కోరే దరఖాస్తు పత్రం (విభాగం 6 మరియు విభాగం 19(2).

### ఫారం 4:

ఉపయోగించుకున్న జీవ వనరు, సహపరిజ్ఞానాన్ని మూడో పక్షానికి బదిలీ కోసం జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ నుంచి అనుమతి కోరే దరఖాస్తు పత్రం (విభాగం 20(2)).

ఇవే కాక, అనుబంధంలోని ఫారం 5, 6 మరియు 7 – చట్టంలోని విభాగం 50 ప్రకారం ఆప్పీల్‌కు ఉద్దేశించినవి, అపరాధములకు వ్యతిరేకంగా చేసే ఫిర్యాదులకు సంబంధించినవి.

# జీవవైవిధ్య యాజమాన్య కమిటీలు

జీవవైవిధ్య యాజమాన్య కమిటీల ఏర్పాటు: ఈ చట్టం దేశంలో స్థానిక సంస్థల పరిపాలన అమలులో ఉన్న ప్రతి ప్రాంతంలోనూ జీవవైవిధ్య యాజమాన్య కమిటీలు (బి.ఎం.సి) ఏర్పాటయ్యేలా చూస్తుంది. భారతదేశం గ్రామాలలో ఉంది. కాబట్టే ఈ చట్టం - దేశంలోని ఘనమైన జీవవైవిధ్యాన్ని పరిరక్షించే బాధ్యతను - జీవవైవిధ్య యాజమాన్య కమిటీలపై ఉంచింది.

ఈ క్రింది ఉద్దేశాలను నెరవేర్చేందుకు జీవవైవిధ్య యాజమాన్య కమిటీలు ఏర్పడుతాయి:

- జీవవైవిధ్య సంరక్షణని పెంపొందించడం
- జీవవైవిధ్యపు సుస్థిర వినియోగాన్ని పెంపొందించడం
- జీవవైవిధ్యాన్ని గ్రంథస్తం చేయడాన్ని పెంపొందించడం
- ఆవాసాలను సంరక్షించడం
- భూజాతులను పరిరక్షించడం
- జానపద రకాలు, సేద్య కారులను పరిరక్షించడం
- పెంపుడు జంతువుల జాతులకు పరిరక్షించడం
- సూక్ష్మ జీవరాశుల సంరక్షణ
- జీవవైవిధ్యానికి సంబంధించిన పరిజ్ఞానాన్ని కాలక్రమంలో పొందుపరచటం

జీవవైవిధ్య యజమాన్య కమిటీల ప్రథమిక బాధ్యత పరిరక్షణ. దీనికోసమే అవి అనేక కార్యక్రమాలు చేపట్టుతాయి.

జీవవైవిధ్య ప్రజా రిజిస్టర్లు రూపొందించడం, స్థానిక జీవవైవిధ్యపు సమస్యలపై - మేధో సంపత్తి హక్కులపై, సంప్రాదాయక పరిజ్ఞానంపై - రాష్ట్ర జీవవైవిధ్య మండలి జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థలతో సంప్రదింపులు, మొదలైన కార్యక్రమాలన్నీ జీవవైవిధ్యాన్ని పరిరక్షించడంలోనూ, వినియోగించడంలోను సముదాయాలను బలోపేతం చేయడానికి ఉద్దేశించినవే

జీవవైవిధ్య నిబంధనలు, 2004 జీవవైవిధ్య చట్టం ప్రకారం ఆయా రాష్ట్రాలు రూపొందించిన నిబంధనలు, జీవవైవిధ్య యాజమాన్య కమిటీల ఏర్పాటుకి సంబంధించిన అంశాలను వివరిస్తాయి.

# జీవవైవిధ్య యాజమాన్య కమిటీల ఏర్పాటు

జీవవైవిధ్య నిబంధనలు 2004 లోని 22వ నిబంధన ప్రకారం ప్రతి స్థానిక సంస్థ దాని భౌగోళిక పరిధిలో ఓ జీవవైవిధ్య యాజమాన్య కమిటీ ఏర్పాటు చేయాలి. ఈ కమిటీలో ఒక చైర్‌పర్సన్ ఉంటారు, చైర్‌పర్సన్ కాకుండా స్థానిక సంస్థలచే నియమంచబడిన ఆరుగురు సభ్యులు ఉండాలి.

జీవవైవిధ్య నిబంధనలు జీవవైవిధ్య సంరక్షణలో మహిళలకు సమాన భాగస్వామ్యం కల్పించాయి. జీవవైవిధ్య యాజమాన్య కమిటీలో కనీసం మూడోవంతు మహిళలు ఉండాలి. ఇంకా, 18% షెడ్యూలు తెగలు/షెడ్యూలు కులాలకు చెందినవారు ఉండాలి.

జీవవైవిధ్య యాజమాన్య కమిటీలకు చైర్‌పర్సన్‌గా ఎన్నికయ్యే వ్యక్తి కమిటీలో సభ్యులై ఉండాలి, స్థానిక సంస్థ చైర్‌పర్సన్ నేతృత్వంలో జరిగే సమావేశంలో ఈ ఎన్నిక జరగాలి. ఎన్నికలో అభ్యర్థులకి ఓట్లు సరిసమానంగా వస్తే స్థానిక సంస్థల చైర్‌పర్సన్‌కి నిర్ణాయక ఓటు ఉంటుంది. జీవవైవిధ్య కమిటీల చైర్‌పర్సన్ పదవీకాలం స్థానిక సంస్థకు చైర్‌పర్సన్‌గా కొనసాగినంత కాలం ఉంటుంది.

జీవవైవిధ్య యాజమాన్య కమిటీ నిర్ణీతకాలవ్యవధి ప్రకారం సమావేశమవుతూ ఉండాలి. ఈ సమావేశాలకు స్థానిక శాసనసభ్యులు /లేదా శాసనమండలి సభ్యులు, స్థానిక పార్లమెంటు సభ్యులు ప్రత్యేక అతిథులుగా హాజరుకావచ్చును.



జీవవైవిధ్య చట్టం ప్రకారం ఏ ఉద్దేశాలతో అయితే జీవవైవిధ్య యాజమాన్య కమిటీలు ఏర్పడ్డాయో, ఆ ఉద్దేశాలను నెరవేర్చే విధులనే అవి నిర్వహిస్తాయి. జీవవైవిధ్య నిబంధనల ప్రకారం జీవవైవిధ్య యాజమాన్య కమిటీల ప్రధాన విధి జీవవైవిధ్య ప్రజా రిజిస్టర్లు రూపొందించడం. స్థానికంగా లభ్యమయ్యే జీవ వనరుల (జంతు/వృక్ష జాతులు) సమగ్ర సమాచారాన్ని, వాటి ఔషధ తత్వాలని, ఇతర ప్రయోజనలనూ, సంప్రాదాయిక విజ్ఞానాన్ని గ్రంథస్తం చేయటమనే ఉద్దేశంతో ఈ రిజిస్టర్లను రూపొందిస్తారు. ప్రతీ ప్రాంతంలోని జీవ వనరుల సమాచారం లభించినప్పడే వాటి వినియోగానికి తగిన ప్రణాళికలు రూపొందించగలరు. కాబట్టి జీవవైవిధ్య యాజమాన్య కమిటీల ఏర్పాటులోని లక్ష్యాలలో మొదటి అంచె ప్రజా జీవవైవిధ్య రిజిస్టర్లు రూపిందించటం.

జీవవైవిధ్య ప్రజా జీవవైవిధ్య రిజిస్టర్లను యాజమాన్య కమిటీలు స్థానిక సముదాయాలను సంప్రదించి రూపొందిస్తాయి. ఆ ప్రాంతంలో స్థానికంగా లభించే జీవ వనరులు, వాటికి సంబంధించిన స్థానిక పరిజ్ఞానం, వైద్య పరిజ్ఞానం, లేదా ఈ వనరుల ఇతర ప్రయోజనాలు లేదా వీటి సహసంప్రదాయ పరిజ్ఞానం గురించి స్థానిక సముదాయాలతో సంప్రదిస్తాయి.

తమ భౌగోళిక పరిధిలోని జీవ వనరుల వాడుక, వినియోగం గురించి జీవవైవిధ్య యాజమాన్య కమిటీలు రాష్ట్ర జీవవైవిధ్య మండలితోనూ, జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థతోనూ సంప్రదింపులు జరుపుతాయి. స్థానిక జీవవైవిధ్య సమస్యలపై – మేధో సంపత్తి హక్కులపై, సంప్రదాయక జ్ఞానంపై – రాష్ట్ర జీవవైవిధ్య మండలి, జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థకి సరైన పరిపుష్టిని అందించడం జీవవైవిధ్య యాజమాన్య కమిటీల ముఖ్య బాధ్యత.



జీవవైవిధ్య యాజమాన్య కమిటీలు జీవ వనరులను ఉపయోగించే స్థానిక వైద్యులు, చికిత్సకుల సమాచారాన్ని కూడా అందుబాటులో ఉంచుతాయి.

జీవవైవిధ్య యాజమాన్య కమిటీలు తమ విధులను, బాధ్యతలను సక్రమంగా, సమర్థవంతంగా నిర్వహించడానికి జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ, రాష్ట్ర జీవవైవిధ్య మండలి సహాయం చేస్తాయి. జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ – ప్రజా జీవవైవిధ్య రిజిస్టర్ల నమూనాను నిర్దేశించి, వాటిని ఎలెక్ట్రానిక్ డాటా బేస్ రూపంలో మార్చడానికి వీలుగా అందిస్తుంది.

జీవవైవిధ్య యాజమాన్య కమిటీలు ప్రనజా జీవవైవిధ్య రిజిస్టర్లను నిర్వహించటానికి అవసరమైన మార్గదర్శకత్వాన్ని, సాంకేతిక సహాయాన్నీ జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ, రాష్ట్ర జీవవైవిధ్య మండలి అందిస్తాయి. జీవవైవిధ్య ప్రజా రిజిస్టర్లను జీవవైవిధ్య యాజమాన్య కమిటీలు నిర్వహించి, వాటిలోని అంశాలను క్రమబద్ధీకరిస్తాయి.

జీవవైవిధ్య యాజమాన్య కమిటీల మరో ముఖ్య పాత్ర – తమ భౌగోళిక పరిధిలోకి వచ్చే జీవ వనరుల "వాడుక, ప్రయోజనాల పంపకం" యంత్రాంగం యొక్క రిజిస్టర్‌ని కూడా నిర్వహించటం. ఈ రిజిస్టర్‌లో తమ ప్రాంతంలోని జీవ వనరుల లేదా వాటి సహసంప్రాదాయ పరిజ్ఞానం వాడుక వివరాలు, విధించిన రుసుము, పొందిన ప్రయోజనాలు, ప్రయోజనాలను పంచుకున్న విధానం గురించి వివరంగా ఉంటుంది.

జీవవైవిధ్య యాజమాన్య కమిటీల విధుల సమీకృతమైనవి. ఏ ఉద్దేశంతో అయితే వాటిని స్థాపించి, అధికారాలు అందించారో, ఆ అధికారాల ద్వారా ఈ విధులను నిర్వహిస్తాయి.

తమ బౌగోళిక పరిధిలోని జీవవైవిధ్యాన్ని సక్రమంగా పరిరక్షించేందుకు అవసరమైన జీవవైవిధ్య ప్రజా రిజిస్టర్లను నిర్వహించే ముందుగా జీవవైవిధ్య యాజమాన్య కమిటీలు ఈ క్రింది అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి.

- తమ భౌగోళిక పరిధిలోని ప్రస్తుత జీవవైవిధ్య సవాళ్ళు
- తమ భౌగోళిక పరిధిలోని మొక్కల, పూల జాతుల సమాచారం, వాటి స్థానిక నామాలతో సహా.
- తమ భౌగోళిక పరిధిలోని మొక్కల, పూల జాతుల సహసంప్రదాయ పరిజ్ఞానం.
- స్థానిక జీవవైవిధ్యాన్ని పరిరక్షించడం, సుస్థిర వినియోగంలో స్థానిక సముదాయాల అలవాట్లు.

ఇవేకాకుండా, జీవవైవిధ్య యాజమాన్య కమిటీలు కాలానుగుణంగా సమావేశమై – జీవ వనరుల సంరక్షణ, సాగు, తయారీ వీటి సహసంప్రదాయ పరిజ్ఞానానికి సంబందించిన అంశాలపై, సుస్థిర జీవజాతుల కోసం జీవ వనరులకు విలువ కట్టడం వంటి అంశాలను చర్చించాలి.

జీవవైవిధ్య యాజమాన్య కమిటీలు తమ ప్రాంతంలోని జీవవైవిధ్యపు స్వభావాన్ని ప్రతిబింబించడం అత్యవసరం. ఫలితంగా, స్థానికుల జీవనంలోని పలురకాల అనుభవాలని పరిరక్షించుకుని, స్థానిక విజ్ఞానం, సంప్రదాయం, వారసత్వాలను కాపాడుకోగలుగుతాయి.

ఒకవేళ స్థానిక జీవవైవిధ్యానికి తక్షణ ప్రమాదం పొంచి ఉన్నా, లేదా క్షీణించినా, జీవవైవిధ్య యాజమాన్య కమిటీలు వెంటనే పర్యావరణ పునరుద్ధరణని చేపట్టాలి.



తమ భౌగోళిక పరిధిలోని స్థానిక వారసత్వ వృక్షాలు, జంతువులు / సూక్ష్మజీవులు, పవిత్ర తోపులు, పవిత్ర జల వనరులు వంటి జీవవైవిధ్య వారసత్వ స్థలాలను కాపాడడం కూడా జీవవైవిధ్య యాజమాన్య కమిటీల ప్రధాన బాధ్యతలో ఒకటి.



ఈ అన్ని విధులను జీవవైవిధ్య యాజమాన్య కమిటీలు సమర్థంగా నిర్వహించాలంటే ప్రజలలో జీవవైవిధ్యం పట్ల చైతన్యం అవసరం. జీవ వనరుల పరిరక్షణ, స్థానిక జీవ వనరులను వాడుకోవడం ద్వారా లభించే ప్రయోజనాలను సముచితంగా, సమానంగా పంచుకోవటం వంటి ఇతర అన్ని జీవవైవిధ్య అంశాలపై స్థానిక ప్రజలకు అవగాహన కల్పించాలి. ఇందుకోసం జీవవైవిధ్య యాజమాన్య కమిటీలు విజ్ఞాన, ప్రచార కార్యక్రమాలు రూపొందించి అమలు చేయాలి.

జీవవైవిధ్య యాజమాన్య కమిటీలు తమ ఉద్దేశాలను నెరవేర్చేందుకు పై విధులనే కాకుండా, ఇతర విధులను కూడా నిర్వర్తించాలి.

- జీవవైవిధ్య యాజమాన్య కమిటీల సిబ్బందికి శిక్షణ అవసరాలు.
- వాడుక, ప్రయోజనాల పంపకం ఒప్పందం పరిధిలోకి వచ్చే జీవ వనరులను గుర్తించడం.
- భౌగోళిక సూచి (జియోగ్రాఫికల్ ఇండికేటర్స్, ) నమోదు కోసం సంభావనీయమైన వస్తువుల జాబితా రూపొందించడం.
- పరిరక్షణ, సంరక్షణ, వృద్ధి చేయడం కోసం జీ వనరులను గుర్గించడం.
- స్థానిక పద్ధతులను పరిగణనలోకి తీసుకుని తమ ప్రాంతంలోని జీవ వనరుల పరిరక్షణ, సంరక్షణ మరియు పెంపుదల చేపట్టడం.
- జీవవైవిధ్య యాజమాన్య కమిటీలు – జీవ వనరుల లభ్యత, మంజూరయిన సంప్రదాయిక జ్ఞానం వివరాలు, బయటి వ్యక్తులు / సంస్థల నుంచి వసూలు చేసిన రుసుము, పొందిన ప్రయోజనాలు, వాటిని పంచుకున్న విధానం

మొదలైన అంశాలతో ప్రజా జీవవైవిధ్య రిజిస్టర్‌ని నిర్వహించాలి. ఈ రిజిస్టర్‌ని అత్యంత భద్రంగా ఉంచాలి.

- కాలనుగుణంగా సమావేశాలు నిర్వహించుకుని, ప్రణాళికలు రూపొందించుకోవాలి. తమ కార్యకలాపాలను సమీక్షించుకుని చర్చించుకోవాలి.
- తమ సమావేశాల మినిట్స్‌ని నమోదు చేసి, తమ పరితీరు, పురోగతి, ప్రణాళికలు వంటి అంశాలపై స్థానిక సంస్థకు, రాష్ట్ర జీవవైవిధ్య మండలికి నివేదికలందించాలి.
- జమాఖర్చులను సక్రమంగా నిర్వహించాలి, నిర్ణీతకాలంలో తనిఖీ చేయించాలి.

## జీవవైవిధ్య యాజమాన్య కమిటీల పాత్ర:

వాడుక, ప్రయోజనాల పంపకం యంత్రాంగాన్ని సమర్థవంతంగా అమలుచేయడం కోసం "దిగువ నుంచి ఎగువ" విధానాన్ని పాటించడంలో జీవవైవిధ్య యాజమాన్య కమిటీల పాత్ర, విదులు ఉపకరిస్తాయి. దేశంలోని చట్టబద్ధమైన వాడుక, ప్రయోజనాల పంపిణీ వ్యవస్థకీ, లబ్దిదారులకీ మధ్య జీవవైవిధ్య యాజమాన్య కమిటీలు సంధానకర్తగా వ్యవహరిస్తాయి.

ఇటువంటి సందర్భాలలో, వాడుక, ప్రయోజనాల పంపకం యంత్రాంగాన్ని ప్రభావవంతంగా పనిచేయించాలంటే ఈ అంశాలపై ప్రజలకు చైతన్యం కల్గించాలి, వారి సహకారం పొందాలి. స్థానిక ప్రజా సముదాయాలకు జీవవైవిధ్య చట్టం అంటే జీవవైవిధ్య యాజమాన్య కమిటీలుగానే అవగాహన కలుగుతుంది.

అవగాహన కార్యక్రమాలు, సహభాగ కార్యక్రమాల రూపకల్పన మరియు అమలుచేయడం ద్వారా వాడుక, ప్రయోజనాల పంపక వ్యవస్థలో స్థానికులు క్రియాశీలంగా పాల్గొనేలా చేయవచ్చు.

జీవ వనరుల వాడుక, వినియోగానికి సంబంధించి అన్ని రకాల దరఖాస్తులను స్థానిక ప్రజల ఆమోదంతో, సంప్రదింపుల ద్వారా జీవవైవిధ్య యాజమాన్య కమిటీలు చేపట్టేలా చూస్తాయి. జాతీయ జీవవైవిధ్య ప్రధికార సంస్థ, రాష్ట్ర జీవవైవిధ్య మండలి.

వాడుక, ప్రయోజనాల పంపకం ఒప్పందం రూపకల్పనలో పరస్పరం ఆమోదించిన షరతుల (మ్యూచువల్లీ అగ్రిడ్ టర్మ్స్ (MAT) రూపకల్పనలో – స్థానిక సముదాయాలు భాగం పంచుకునేలా మధ్యవర్తిత్వం చేస్తాయి.

జీవవైవిధ్య యాజమాన్య కమిటీలు జీవ వనరుల వాడుక, మంజూరయిన సంప్రదాయిక జ్ఞానం వివరాలు, వసూలు చేసిన రుసుము, పొందిన ప్రయోజనాలు, వాటిని పంచుకున్న విధానం మొదలైన అంశాలతో ప్రజా జీవవైవిధ్య రిజిస్టర్‌ని నిర్వహించడం ద్వారా ప్రభావవంతమైన మూల్యాంకనదారుగా, చెక్ పాయింట్‌గా వ్యవహరిస్తాయి.

సాంకేతిక మద్దతు బృందాలు (టి.ఎస్.జి), రాష్ట్ర జీవవైవిధ్య మండలి, జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థల సహాయంతో జీవవైవిధ్య యాజమాన్య కమిటీలు ఈ క్రింది కార్యకలాపాలను చేపడుతాయి. ఇవి జీవవైవిధ్య చట్టం, 2002లోని “వాడుక, ప్రయోజనాల పంపకం” ప్రకరణాలను సమర్థంగా అమలుచేయడంలో ఉపకరిస్తాయి.

- ప్రస్తుత జీవ వనరుల వినియోగం మరియు సహ సంప్రదాయ పరిజ్ఞానం వాడుక, లబ్ధిదారులు పొందే అసలైన ప్రయోజనాలను గణించడం వంటి స్థానిక “వాడుక, ప్రయోజనాల పంపకం” అవసరాలను అంచనా వేయడంలో స్థానిక సముదాయాలను భాగస్వాములను చేయడం.
- వాడుక, ప్రయోజనాల పంపకం ఒప్పందం పరిధిలోకి వచ్చే జీవ వనరులను వాటి సహసంప్రదాయ పరిజ్ఞానాన్ని గుర్తించడం, సన్నద్ధం చేయడం.
- ప్రజా జీవవైవిధ్య రిజిస్టర్‌ని నిర్వహించడం.
- జీవవైవిధ్యాన్ని సంరక్షించడం కోసం, ప్రస్తుతంఉన్న జీవ వనరుల లభ్యతను గణించేందుకు జీవ వనరుల జాబితాను రూపొందించడం.
- అందరి ఉమ్మడి ప్రయోజానాలకు మేలుకలిగేలా పరిజ్ఞానపు హక్కులు పొందేలా భూమి వాడకం పద్ధతులు, పశుపెంపకం పద్ధతులు,

సాగుబడి, ఇంకా ఇతర సంబంధిత పద్ధతులను సముదాయం చేత మానచిత్రణం చేయించడం.

- వాడుక, ప్రయోజనాల పంపకం కోసం స్థానిక సముదాయాలలోని ఉద్దేశిత ప్రజలలో అవగాహన, చైతన్యం కల్పించడం.
- జీవవైవిధ్య చట్టం, 2002 ప్రకారం వారి ప్రాంతంలోని జీవ వనరులను వినియోగించుకుంటున్న ప్రస్తుత వినియోగదారులను వెల్లడించడం తద్వారా స్థానిక సముదాయాలకు లభించే ప్రయోజనాలను తెలియజేయటం ద్వారా వాడుక, ప్రయోజనాల పంపకం అంశంలో స్థానికులు ఉత్సాహంగా పాల్గొనేలా చేయటం.
- వాడుక, ప్రయోజనాల పంపకం ఒప్పందాలను స్థానిక భాషలలో రూపొందించి, స్థానిక సముదాయాలకు ఆసక్తి కల్గించటం.

వాడుక, ప్రయోజనాల పంపకం ఒప్పందంపై దరఖాస్తు కోసం జరిపే చర్చలతో ఈ మొత్తం వ్యవహారంలో జీవవైవిధ్య యాజమాన్య కమిటీల పాత్ర మొదలవుతుంది. ఈ సందర్భంలో జీవవైవిధ్య యాజమాన్య కమిటీలు పాటించాల్సిన పద్ధతులు ఆయా రాష్ట్రాలలోని నిబంధనల ప్రకారం ఉంటాయి. బహిరంగంగా చాటింపు వేయడం, స్థానిక సంస్థల సమావేశం, ఈ సమావేశాలలో స్థానికులతో చర్చలు, వాడుక, ప్రయోజనాల పంపకం దరఖాస్తుపై పూర్తి సమాచారం అందించటం వంటివి ఇందులో భాగాలు. వీటి ద్వారా స్థానికుల ఆమోదం పొందుతారు.

ఇదంతా పూర్తయిన తర్వాత, తమ ప్రాంతంలోని జీవ వనరులను వాడుకునేందుకు వచ్చిన విన్నపాలపై జీవవైవిధ్య యాజమాన్య కమిటీ – రాష్ట్ర జీవవైవిధ్య మండలికి మరియు / లేదా జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థకు తన నిర్ణయం తెలియజేస్తుంది. ఆ నిర్ణయం ప్రకారం జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ ఆ ప్రాంతంలోని జీవ వనరులను వాడుకునేందుకు దరఖాస్తు చేసుకున్న అర్జీలను ఆమోదించడం గానీ త్రోసిపుచ్చడం గానీ చేస్తుంది.



పై ప్రక్రియ అంతా పూర్తయ్యాక, జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ వాడుక, ప్రయోజనాల పంపకం ఒప్పందాలపై సంతకాలు చేస్తుంది.

రాష్ట్ర జీవవైవిధ్య మండలితో కలిసి, జీవవైవిధ్య యాజమాన్య కమిటీ ఒప్పందం ప్రకారం స్థానిక సముదాయాలకు అందాల్సిన ప్రయోజనాలలో సమాన వాటా అందేలా చూస్తాయి.









ప్రయోజనాలు జీవవైవిధ్య యాజమాన్య కమిటీలకు చేరగానే, కమిటీలు ఆ ప్రయోజనాలను లబ్ధిదారులకు అందిస్తాయి. ఆ ప్రయోజనాలను స్థానిక ప్రజల అభ్యున్నతికి, జీవనోపాధికి వినియోగిస్తాయి.

జీవవైవిధ్య ప్రజా రిజిస్టర్లను రూపొందించడానికి, జీవవైవిధ్య యాజమాన్య కమిటీల నిర్వహణకి - జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ 2010లోనూ, 2013లోనూ, మార్గదర్శకాలను విడుదల చేసింది.

## అపరాధాలకు చట్టం ప్రకారం విధించబడే జరిమానా

చట్టంలోని 3, 4, 6, 7, 24(2) విభాగాలను ఉల్లంఘిస్తే అది కేసుపెట్టదగిన నేరం. దీనికి జామీను లభించదు.

దేశంలో జీవ వనరులను ప్రమాదంలోకి నెట్టే నేరాలపై శిక్ష విధించే హక్కు చట్టానికి ఉంది. కాబట్టి దేశంలోని జీవ / జన్యు వనరులను అక్రమంగా వాడుకోవటం పొదటం సుస్థిరంగా వాడుకోకపోవడం / దోచుకోవటం వాడుకున్న / వినియోగించుకున్న వ్యక్తి అన్యాయంగా ధనవంతుడవటం ప్రయోజనాలను సముచితంగా, సమానంగా పంచుకోకపోవటం వంటివి శిక్షార్హమైన నేరాలు. వీటికి భారీ మొత్తంలో జరిమానాతో పాటు జైలు శిక్ష కూడా విధించడం జరుగుతుంది.

3వ విభాగం, 4వ విభాగం, 6వ విభాగంలోని నిబంధనలను ఉల్లంఘిస్తే, జరిమానాగా పది లక్షల రూపాయలు మరియు / లేదా అయిదు సంవత్సరాల వరకు జైలు శిక్ష విధించబడుతుంది.

7, 24(2) విభాగాలను ఉల్లంఘిస్తే జరిమానాగా అయిదు లక్షల రూపాయలు మరియు/లేదా మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష విధించబడుతుంది.

ఎవరైనా వ్యక్తి కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం, జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ, లేదా రాష్ట్ర జీవవైవిధ్య మండలి ఇచ్చిన ఏదైనా ఆదేశం లేదా చేసిన ఉత్తరువును ఉల్లంఘించినట్లయితే, అందుకోసం ఈ చట్టం ప్రకారం విడిగా ఎటువంటి శిక్షనూ విధించనందున, ఆ వ్యక్తికి ఒక లక్ష రూపాయల వరకూ జరిమానా రెండవ లేదా తరువాతి నేరం సందర్భంగా రెండు లక్షల రూపాయల వరకూ జరిమానా, నిరంతరం ఉల్లంఘిస్తున్న సందర్భంలో ఉల్లంఘన జరిగినంత కాలమూ, ప్రతీరోజు అదనంగా రెండు లక్షల రూపాయల వరకూ జరిమానా విధించబడుతుంది.

## సంకేతాక్షరాలు (Acronyms)

| | |
|---|---|
| ABS | Access and Benefit Sharing |
| BD | Biological Diversity |
| BMCs | Biodiversity Management Committees |
| CBD | Convention on Biological Diversity |
| GI | Geographical Indicators |
| MAT | Mutually Agreed Terms |
| MTA | Material Transfer Agreement |
| NBA | National Biodiversity Authority |
| PBR | People's Biodiversity Registers |
| PIC | Prior Informed Consent |
| SBBs | State Biodiversity Boards |
| SC/ST | Schedule Caste / Schedule Tribes |
| TSGs | Technical Support Groups |

## ప్రాజెక్టు గురించి

జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ ప్రస్తుతం దేశంలోనే తొలిసారిగా "వాడుక, ప్రయోజనాల పంపకం ప్రాజెక్టు"ని నిర్వహిస్తోంది. ఇది యు.ఎన్.ఇ.పి – జి.ఇ.ఎఫ్ – ఎం.ఒ.ఇ.ఎఫ్ సంయుక్తంగా నిర్వహిస్తున్న "2002 నాటి జీవవైవిధ్య చట్టాన్ని, 2004లో ఏర్పరిచిన జీవవైవిధ్య నిబంధనలను అమలు చేసేందుకు సంస్థాగత నిర్మాణాలను బలోపేతం చేటం" ప్రాజెక్టులో భాగం. అయితే దీని ప్రధాన దృష్టి "జీవ

వనరుల లభ్యత, ప్రయోజనాల పంపకం"పై ఉంటుంది. ఈ ప్రాజెక్టు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, గుజరాత్, పశ్చిమ బెంగాల్, హిమాచల్ ప్రదేశ్ మరియు సిక్కింలో జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ మరియు ఇంకా అయిదు రాష్ట్రాల జీవవైవిధ్య మండలిలు, బొటానికల్ సర్వే ఆఫ్ ఇండియా (BSI), జూలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (ZSI), యు.ఎన్.ఇ.పి సంస్థకి చెందిన డివిజన్ ఆఫ్ ఎన్విరాన్‌మెంట్ లా అండ్ కన్వెన్షన్స్ (DELC), యునైటెడ్ నేషన్స్ యూనివర్సిటీ – ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్ స్టడీస్ (UNU-IAS), యునైటెడ్ నేషన్స్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (UNDP), గ్లోబల్ ఎన్విరాన్‌మెంట్ ఫెసిలిటీ (GEF)ల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించబడుతోంది.

**ఈ ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశాలు:**

- "వాడుక, ప్రయోజనాల పంపకం" కోసం జీవావరణ వ్యవస్థలలో జీవవైవిధ్యాన్ని అంటే ఉదాహరణకి అడవులు, వ్యవసాయం, తడినేలలు మొదలైన వాటిని గుర్తించడం, వాటికి ప్రామాణిక ఆర్థిక విలువకట్టే విధానాలను రూపొందించడం.

- లభ్యత, ప్రయోజనాల పంపకానికి సంబంధించి చట్టపరమైన ఉపకరణాలు, విధి విధానాలు, మార్గదర్శకాలు, నియమావళి రూపొందించడం.

- "వాడుక, ప్రయోజనాల పంపకం" ప్రాజెక్టు విధివిధానాలను, చట్టపరమైన నిబంధనలను జాతీయ స్థాయిలో అమలుచేయడం, తద్వారా అంతర్జాతీయంగా "వాడుక, ప్రయోజనాల పంపకం" విధానాలకు దోహదం చేయడం.

- 2002నాటి జీవవైవిధ్య చట్ట ప్రకారం జీవవైవిధ్య నిబంధనలను, అమలు చేసే నిబంధనలను బలోపేతం చేయడం "కోసం సామర్థ్యం పెంచే కార్యక్రమాలు.

- దేశ, రాష్ట్ర, స్థానిక స్థాయిలలో జీవవైవిధ్య నిధులను ఏర్పరుచుకొని, బలోపేతం చేసుకోవడం.

- "వాడుదల, ప్రయోజనాల పంపకం (ABS)" కార్యక్రమాలపై ప్రజల అవగాహనని, పరిజ్ఞానాన్ని పెంచడం.

# జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ

జీవవైవిధ్య సంరక్షణ, వనరుల సుస్థిర వినియోగం ద్వారా లభించే ప్రయోజనాలను సముచితంగా, సమ పంపకం చేసేందుకు గాను భారత ప్రభుత్వం 2002లో జీవవైవిధ్య చట్టం (BD ACT) రూపొందించబడింది. జీవవైవిధ్య చట్టాన్ని అమలు పరిచేందుకుగాను 2003లో జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ (ఎన్.బి.ఎ) ఏర్పడింది. ఈ సంస్థ చట్టబద్ధమైనది, స్వతంత్ర్యమైనది. సదుపాయాలను కల్పించడం, నియంత్రించడం, సలహాలు ఇవ్వడం ఈ సంస్థ విధులు.

జీవవైవిధ్య చట్టం ఓ వికేంద్రీకృత మూడంచెల వ్యవస్థల ద్వారా పనిచేస్తుంది. జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ (ఎన్.బి.ఎ), – జీవవైవిధ్య సంరక్షణకు సంబంధించి కేంద్ర ప్రభుత్వానికి సలహాలను ఇస్తుంది. జీవ వనరుల లభ్యత, ప్రయోజనాలను సముచిత, సమ పంపకం జరిగేలా చూస్తుంది. చట్టంలోని సబ్ సెక్షన్ (1) సెక్షన్ (37) ప్రకారం వారసత్వ ప్రాంతాలుగా జీవవైవిధ్య ప్రాధాన్యత ఉన్న ప్రాంతాల ఎంపికలో రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన సూచనలు, సలహాలను ఇస్తుంది.

రాష్ట్ర జీవవైవిధ్య మండల కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ఏ మార్గదర్శకాలకు లోబడి, జీవవైవిధ్య సంరక్షణ, వాటి అంశాల సుస్థిర వినియోగం, జీవ వనరుల వినియోగం ద్వారా లభించే ప్రయోజనాలు సముచితంగా పంపకం చేయడంలో రాష్ట్ర ప్రభుత్వాలకి సలహాలు ఇస్తాయి. దేశీయుల నుంచి ఏదైనా జీవ వనరుల వాణిజ్య వినియోగం కోసం లేదా జీవ పరిరక్షణ, జైవిక వనరుల వినియోగం కోసం వచ్చే ఆర్జీలకు ఆమోదం తెలుపుతాయి లేదా ఇతర మంజూరులను చేసి క్రమబద్ధీకరిస్తాయి.

స్థానిక స్థాయిలో జీవవైవిధ్య యాజమాన్య కమిటీ తన ప్రాంతంలో – జీవవైవిధ్య సంరక్షణ కోసం, ధారణీయ వినియోగం కోసం, ఇంకా జీవవైవిధ్యాన్ని – అంటే ఆవాసాలను రక్షించడం, నేల జాతులను కాపాడడం, జానపద రీతులను, వృక్షజాతులను, పెంపుడు జంతువులను, మేలు రకపు జంతుజాతులను, మైక్రో ఆర్గానిజమ్స్ వంటి వాటి విషయాలను గ్రంథస్థం చేయడానికి, జీవవైవిధ్యానికి సంబంధించిన విజ్ఞానాన్ని కాలఅనుక్రమణికలో వ్రాయడానికి బాధ్యత వహిస్తాయి.

చెన్నై కేంద్రంగా పనిచేసే జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ (ఎన్.బి.ఎ), తన సంస్థాగత నిర్మాణం ద్వారా, రాష్ట్ర జీవవైవిధ్య మండలి ద్వారా, జీవవైవిధ్య యాజమాన్య కమిటీల ద్వారా, నిపుణుల సహాయంతో తన విధిని నిర్వహిస్తుంది.

స్థాపించిన నాటి నుంచి నేటి వరకు ఎన్.బి.ఎ 28 రాష్ట్రాలలో రాష్ట్ర జీవవైవిధ్య మండలిల ఏర్పాటుకు సహకరించింది. ఇంకా దేశవ్యాప్తంగా స్థానిక స్థాయిలలో 33000 జీవవైవిధ్య యాజమాన్య కమిటీల ఏర్పాటుకు దోహదం చేసింది.

## తెలంగాణ రాష్ట్ర జీవవైవిధ్య మండలి

తెలంగాణ రాష్ట్ర జీవవైవిధ్య మండలి భారత ప్రభుత్వ జీవవైవిధ్య చట్టం - 2002 లోని ఉద్దేశ్యాల కోసం తెలంగాణ ప్రభుత్వం 2014లో ఏర్పాటు చేసిన చట్టబద్ధమైన స్వయం ప్రతిపత్తిగల కార్పోరేట్ సంస్థ.

ఈ మండలిలో రాష్ట్ర ప్రభుత్వంచే నియమించబడిన ఒక అధ్యక్షుడు, ఒక సభ్య కార్యదర్శి, సంబంధిత ప్రభుత్వ శాఖలకు చెందిన ఐదుగురు పదవిరీత్యా సభ్యులు మరియు జీవవైవిధ్య అంశాలలో నిపుణులైన నలుగురు సభ్యులు ఉంటారు.

జీవవైవిధ్య సంరక్షణ, వాటి అంశాల సుస్థిర వినియోగానికి సంబంధించిన విషయాలపై రాష్ట్ర ప్రభుత్వానికి సలహా ఇవ్వడం.

జీవ వనరుల వినియోగం ద్వారా సమకూరే ప్రయోజనాల న్యాయోచిత పంపిణీ.

జీవ వనరుల వాణిజ్య అవసరాల కోసం, జీవ జాతుల సర్వే లేదా జీవ వనరుల వినియోగం కోసం అందిన అభ్యర్థనలను పరిష్కరిస్తూ ఆయా వనరుల వినియోగాన్ని క్రమబద్ధీకరించడం.

జీవవైవిధ్య చట్టానికి సంబంధించిన నిబంధనలను అమలు పరచటానికి అవసరమైన విధంగా లేదా రాష్ట్ర ప్రనభుత్వం నిర్దేశించిన ఇతర విధులను నిర్వర్తించడం.

ఇందుకు అనుగుణంగా తెలంగాణ ప్రభుత్వం 2014లో రాష్ట్ర జీవవైవిధ్య మండలిని ఏర్పాటుచేసి జీవవైవిధ్య నియమావళి - 2015ని రూపొందించింది. దీని ప్రకారం జీవ వనరుల సేకరణ మరియు వినియోగానికి సంబంధించిన కార్యకలాపాలపై నియంత్రణ, స్థానిక సంస్థల పరిధిలో జీవవైవిధ్య వారసత్వ స్థలాల గుర్తింపు, నిర్వహణ మొదలగు విధులను రాష్ట్ర జీవవైవిధ్య మండలి చేపడుతుంది.

జీవవైవిధ్య చట్టం - 2002లోని 41వ విభాగం క్రింద చెప్పబడిన విధంగా, ప్రతి స్థానిక సంస్థ తన అధికార పరిధిలో ఒక జీవవైవిధ్య యాజమాన్య కమిటీని ఏర్పాటు చేయాలి. ఆ ప్రకారంగా జిల్లా ప్రజాపరిషత్, మండల ప్రజాపరిషత్, గ్రామ పంచాయితీ స్థాయిలో, అలాగే పురపాలక సంస్థ మరియు నగర పాలక సంస్థల స్థాయిల్లో జీవవైవిధ్య యాజమాన్య కమిటీలను ఏర్పాటు చేయవలసి ఉంటుంది.

సుసంపన్నమైన జీవవైవిధ్యం కలిగిన జీవావరణ వ్యవస్థలు: అరుదైన కొన్ని ప్రాంతాలకే పరిమితమైన లేదా అంతరించిపోయే ప్రమాదం వున్న జాతులు; సాగు చేయబడే పంటల మూల జాతులు; శిలాజ లభ్యత గల ప్రాంతాలు మొదలైన ప్రత్యేక ఉనికి కలిగిన భౌగోళిక ప్రదేశాలను జీవవైవిధ్య వారసత్వ స్థలాలుగా గుర్తించవలసి ఉంది.


## తెలంగాణ రాష్ట్ర జీవవైవిధ్య మండలి

6వ అంతస్తు, చంద్రవిహార్, ఎం.జె. మార్కెట్ రోడ్, నాంపల్లి,

హైదరాబాద్-500 001. **ఫోన్: 040-24602345.**

ఈమెయిల్: telanganabiodiversity@gmail.com | www.tsbiodiversity.org